60th Year of Publication షష్ట్యబ్దోత్సవ సంవత్సరం

# జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 60 సంచిక: 30
28-7-1989
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు రూ 1.50



ముద్దులమామయ్య విజయోత్సవం సందర్భంగా నెల్లూరుకు విచ్చేసిన దాదమూరి బాలకృష్ణను భారీ పూలమాలవేసి హార్దికంగా స్వాగతిస్తున్న 'నర్తకి' యజమాని గుండ్రా జనార్ధనరెడ్డి

## ప్రతిపక్షాలు సిగ్గువిడిచి నాచారం వెళ్తున్నాయి!

ఎంపీల రాజీనామా వ్యవహారం రాష్ట్ర ప్రతిపక్ష నాయకుల ప్రాణానికొచ్చింది. ఈ ప్రతిపాదనచేసి, జాతీయ నాయకులందరిచేత ఆమోదింపజేసి ఆచరణ చేయించడంతో ఎన్.టి.ఆర్. ప్రతిష్ఠ ఇనుమడించింది. జాతీయ ప్రతిపక్ష నేతలందరూ ఆయన్ను మురిపెంగా చూస్తున్నారు. అసలే అహంభావి అయిన ఎన్.టి. రామారావు ఈసంఘటనతో కొండెక్కి కూర్చున్నాడు. దీనితో రాష్ట్రస్థాయి మిత్రపక్షాల నాయకులు ఆయనముందు చేతులు కట్టుకొని నిలబడవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. ఇదివరకు వెంకయ్యనాయుడు, బాలగంగాధరరావు వంటి నాయకులు రామారావు దగ్గరకు సమస్థాయిలో వెళ్లేవారు. ఇప్పుడది కుదరడంలేదు మానసికంగా స్థాయీభేదం ఏర్పడిపోతున్నది.

ఈ అలుసుచూసుకుని ఎన్.టి.ఆర్. వారిని బాగానే ఆడిస్తున్నారు. ఎన్నికల దగ్గర పడిన సమయంలో వారు తనను మించి పోరనే భరోసా వుందాయనకు. అందుకే మొన్న పార్లమెంట్ సభ్యుల ర్యాలీ కార్యక్రమం చర్చించడానికి రాష్ట్ర ప్రతిపక్ష నేతలను నాచారం ఆశ్రమానికి పిలిపించారు. అక్కడ వారు ఆయన షూటింగ్ పూర్తిచేసుకుని వచ్చేవరకు వేచివుండవలసి వచ్చింది. ఆరోజు షూటింగు దృశ్యం-ముత్యాలవాన కురిపించడం; దగ్గరుండి అన్నిపనులూ చూసుకుని ఆదేవేషంతో వచ్చి కూర్చున్నాడాయన. ప్రతిపక్ష నేతలు ఎంతో ఇబ్బందిగా ఫీలయ్యారు; చూసేవారికే ఎబ్బెట్టుగా కన్పించింది. కానీ ఎన్టీఆర్‌కు ఎదురుచెప్పలేని పరిస్థితి. ఒక దినపత్రికావిలేఖరి ఈ దృశ్యాన్ని ఫోటో తీయబోతే, అడ్డుపడి ఆపారు. తామెంత సిగ్గువిడిచి నాచారం వచ్చారో వారికి బాగా తెలుసు. దాన్ని ప్రజలుచూస్తే పరువు పోతుందని వారిభయం.

సీనియర్ ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు కొందరుకూడా ఇదే ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఆయన షూటింగు సెట్ మధ్యకు పిలుస్తున్నాడు వారిని. ఎదురుగా కూర్చోడానికి కుర్చీవుండదు. సినిమా వేషంతోవున్న ఆయన ఎదురుగా నిలబడే వుండాలి. నిలబడే సమాధానం చెప్పాలి ఏమిఖర్మరా బాబూ అని వాపోతున్నారువారు. ఇదివరకు ప్రభుత్వకార్యకలాపాలు సెక్రటేరియట్‌గాని, అబిడ్స్ ఇల్లోగాని నిర్వహించేవారు. ఇప్పుడు క్రమంగా అందర్నీ నాచారానికే రమ్మంటున్నారు.

ఇదిట్లావుండగా ఎంతో సంచలనం సృష్టిస్తుందనుకున్న పార్లమెంటు సభ్యుల రాజీనామా రాష్ట్రంలో తుస్సుమని పోవడంతో రాష్ట్రనాయకులు కంగుతిన్నారు. ప్రజలలో ఈ విధంగాపట్ల ప్రతిస్పందనే కన్పించడంలేదు. ఎన్నికల ముందు ప్రతిపక్షాలకు ఇదొక ఊపుగా ఉపకరిస్తుందని భావించారు. ఆ సూచనలేవీ కన్పడకపోవడంతో రాజీనామా చేసినవారిని రాష్ట్రమంతా తిప్పి ప్రజలలో చైతన్యం తీసుకరావాలని ప్రయత్నిస్తున్నారు.

### హైదరాబాదు వృత్తాంతం

రాజీనామాలు చేసివచ్చిన ఎంపీలలో కూడా సంతోషం కన్పించడంలేదు. చేయమన్న ఎన్.టి. రామారావు, చేయించిన ఉపేంద్రలకు దీనివల్ల జరిగిన నష్టం లేదు. కానీ పదవీచరమాంకంలో ఢిల్లీలో పలురకాల పనులు పెట్టుకొనివున్నవారికి పిడుగుపాటుగా పరిణమించింది ఈ నిర్ణయం. పైగా వారందరూ జీవితకాలపు పెన్షన్‌కు అనర్హులైపోయారు. తన అధికారం ప్రదర్శించుకోవడానికి ఎన్.టి. రామారావు తమను బలిపశువులను చేశారన్నది వీరి గోడు. ఇంత త్యాగం చేసినా రేపటి ఎన్నికలలో మళ్ళీ తమకు టిక్కెట్లు వస్తాయన్న నమ్మకం ఎవరికీ లేదు.

కాంగ్రెస్ పార్టీకి సంబంధించి చెన్నారెడ్డిగారి పరిస్థితి అర్థంకావడంలేదు. ఎన్నికల వరకు తనను కొనసాగిస్తారా, కొనసాగించినా పరువు నిల్పుకొనలా అన్నది ఆయన సంశయం. అధిష్ఠానవర్గంతో అమీతుమీ తేల్చుకోవాలనే తలంపుతో ఆయన ఢిల్లీకి వెళ్ళివున్నారు. ఇంకా తిరిగిరాలేదు. ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులకు సమాధానంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలనే ప్రతిపాదనతో ఆయన పిసిసి సమావేశం జరిపితే పట్టుమని పదిమంది ఎమ్మెల్యేలుకూడా దానికి హాజరు కాలేదు. వచ్చినవారూ ఆ ప్రతిపాదనను సమర్థించలేదు. పిసిసిలో ఆయన పరిస్థితి అదీ, పాపం! ★

## ముఖ్యమంత్రి మెప్పుపొందిన రోడ్లమంత్రి రామనారాయణరెడ్డి!

రోడ్లమంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి తెలుగుదేశం మంత్రులందరిలోకీ నేర్పరిగా నిరూపించుకుంటున్నారు. ఎన్.టి. రామారావు ప్రభుత్వంలో మంత్రిగా పనిచేయడంకంటే, కాంగ్రెసు ప్రభుత్వంలో బంట్రోతుగా వుండడం మెరుగని రాజధాని రాజకీయవాదులు హాస్యమాడుతుంటారు. బంగళా, కారు, దానికాక జెండాకప్ప తెలుగుమంత్రులు మంత్రిగా హోదా వెలగబెట్టే అవకాశంలేదు. స్వంత పి.ఎ.నుకూడా నచ్చినవారిని వేసుకోలేని నిర్భాగ్యులు పాపంవారు. ఏ సీనియర్ ఐఎఎస్ అధికారి వారిమాటను ఖాతరు చేయరు. సగంమంది మంత్రులకు మంత్రి పదవి విలువే తెలియదు.

### యంగ్‌టర్క్ ప్రతిపత్తి నిలుపుకుంటున్నాడు

ఈ పరిస్థితులలో హైదరాబాదులో 'మంత్రి' అన్పించుకోగల్గుతున్న అతి కొద్దిమందిలో రామనారాయణరెడ్డి ఒకడుగా పేరుతెచ్చుకున్నాడు. ఎమ్మెల్యేగా వున్నప్పటినుండి తెలుగుదేశంపార్టీలో యంగ్‌టర్క్ అని పేరాయనకు. కృష్ణబాబు ఆయన జంట. మంత్రి అయిన తర్వాత

-కొరవ 6 వ పేజీలో




పవర్ టిల్లర్ కొంటే పదివేల రూ. సబ్సిడీ



ఐదెకరాల పొలం కల్గిన ఏ రైతైనా పవర్ టిల్లర్ కొనుగోలు చేస్తే రు. 10 000 లు సబ్సిడి ఇవ్వడానికి ఆం. ప్ర. ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ సంసిద్ధత వ్యక్తంచేసింది. జిల్లాలో కేవలం 15 టిల్లర్లకు మాత్రమే ఈ సదుపాయం. రైతుసోదరులు త్వరపడి ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మనవి. సబ్సిడీ దరఖాస్తులు మా దగ్గరున్నాయి వివరాలు తెలియజేస్తాము.

Manufactured by
TILLERS TRACTORS LTD.,
Post Box No. 4801, BANGALORE 560048 INDIA

పవర్‌టిల్లర్‌లలో మేటి
వి ఎస్ టి వారి మిట్సుబిషి శక్తి

ఇండస్ట్రియల్ డీజెల్స్
251, 252, ఆచారినగర్ నెల్లూరు-524 004
ఫోన్స్: 7603 8445,

# విద్య పేరుతో హరిజనులను వేరు చేయడమా?

[illegible]

**కలెక్టరుగారు సంయమనంతో ఆలోచన చేయాలి!**

[illegible]

- హరిజన విద్యార్థుల కోసం హైస్కూళ్లలో ప్రత్యేక తరగతులట!
- బుచ్చి హరిజనుల తిరుగుబాటు!
- హరిజనుల్లోని అజ్ఞానాంధకారాన్ని తొలగించాలనే కలెక్టర్‌గారి ఆరాటం ఆచరణలో వికటిస్తున్నది!
- ఇంత పెద్ద పథక రచనకు పదిమందితో సంప్రదింపులపనిలేదా?

[illegible]

—కొరవ 7 వ పేజీలో

[illegible] శ్రీ అప్పనరావు శంకరన్‌గారు బంజరు భూములు ఇప్పిపోతే, అప్పనరావు సమష్టి సహకార వ్యవసాయ క్షేత్రాలు నెలకొల్పి; కోట్లరూపాయల అప్పులిప్పి; ట్రాక్టర్లు, ఆయిలింజన్లు, మోటార్లు, ఫిల్టర్ పాయింట్లు, ఇప్పించి; భూములను సాగుయోగ్యంచేసి; హరిజనులను గ్రామాలలో రైతులతో సమస్థాయిని, స్థిరమైన ఆదాయమార్గాన్ని కల్పించడానికి కృషిచేశారు. రెండేళ్ల వ్యవధిలో 800 సహకార వ్యవసాయ క్షేత్రాలు నెలకొల్పిన ఘనుడాయన. క్రింది స్థాయి అధికార్ల అ.పి.సి.ఓ. పేరులోని [illegible] వందలాది క్షేత్రాలు నిర్వీర్యమై పప్పుడి; మిగిలిన కొద్ది మాత్రం ఎందరో హరిజనులకు గౌరవమైనరైతులుగా బ్రతికే అవకాశం కల్పించాయి.

# మాదాసు గంగాధరం పేరుతో చెన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డిని పరాభవించాడా?

[illegible] నన్నించుకున్నారు. శ్రీ మాదాసు గంగాధరం; కలదూర్చే సందుఇస్తే, గుడారమంతా ఆక్రమించే లక్ష్యం కనదని నిరూపించుకున్నారు.

గంగాధరానికి కాంగ్రెస్ రాజకీయాలలో ఒక స్థాయిని, పెద్దరికాన్ని కల్లకట్టినవాడు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి. శీనయ్యసేన అధ్యక్షుడుగా పార్టీలోకి ప్రవేశించినందువల్లనే ఆయనకు పిసిసిలో స్థానం దొరికింది. అయితే అదే గంగాధరం ఇప్పుడు ఆనే శ్రీనివాసులురెడ్డికి ఎసరు పెట్టాడట.

పిసిసి అధ్యక్షుడు శ్రీ మర్రి చెన్నారెడ్డికి గంగాధరం ఆత్మీయుడై పోయాడు. చెన్నారెడ్డిగారు ఎక్కడికిపోతే, అక్కడకు తానూవెళ్ళడం; ప్రక్కనచేరి చెవిలో గుసగుసలాడడం ఆయనదూ్యటీ అయిపోయింది.

- ▲ కొడుకు పెళ్ళి పేరుతో ప్రత్యర్థులతో రాజకీయ దౌత్యం నెరపుతున్నాడు
- ▲ పంటరివాడైపోయిన కె. వి. సుబ్బారెడ్డి
- ▲ టిక్కెట్లకోసం కాంగ్రెస్‌వాదుల ఆశలు, అప్పుడే పోటాపోటీలు

[illegible]

—కొరవ 7వ పేజీలో

మ్యారేజి సీజన్ సందర్భంగా లేటెస్ట్ డిజైన్లలో
సూటింగులు, షర్టింగులు, సఫారీస్, సూట్స్ వచ్చియున్నవి

విమల్ శిల్క్ హౌస్
కాప్రవీధి * నెల్లూరు-1
డీలర్స్: రేమాండ్స్ · విమల్ · డిగ్‌జాం · గ్వాలియర్

## హరిజనులు (2వ పేజీ తరువాయి)

[illegible]

## అమ్మకానికి టీచర్ల శిక్షణా సర్టిఫికేట్లు

[illegible]

గూడూరు -శివరాం

## జనవాణి (8వ పేజీ తరువాయి)

[illegible]

-ఒక పౌరుడు

## కుక్కకాటుకు రాజవైద్యం

[illegible]

-ఓంకార రాజవైద్య చికిత్సాకేంద్రం నెల్లూరు.

## ఇళ్లమధ్య గుంటను పెంటతోనా పూడ్చేది?

[illegible]

నెల్లూరు -కె. చొక్కలింగం

## చెన్నారెడ్డి (8వ పేజీ తరువాయి)

[illegible]


# ఇంజనీరింగ్ చదవాలనే కోరిక గల విద్యార్థులు

మరలా ఎంసెట్ పరీక్షకై విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా,
ప్రైవేట్ కాలేజీలలో డొనేషన్లకోసం ధనం వ్యయం లేకుండా

**B. Tech తో అన్నివిధాల సమానమైన A. M. I. E. అర్హతను**
**4 సం॥ల లోపులోనే తక్కువ ఖర్చుతో నెల్లూరులోనే పొందండి.**

- A. M. I. E. అర్హతను పొందినవారు గవర్నమెంటు ఉద్యోగములలో మరియు M. Tech లో చేరుటకు B. Tech వారితో సమానముగా గుర్తించబడుచున్నారు.
- ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, మెకానికల్, సివిల్ శాఖలలో దేనినైనా చదువవచ్చును.
- అన్నిశాఖలవారికి కంప్యూటర్ కోర్సులోకూడా ఇదే 4 సం॥లలో శిక్షణ ఇవ్వబడును.
- సీట్లు పరిమితం। ఎంసెట్‌లో 10,000 లోపు Rank వచ్చినవారికి ప్రాధాన్యత
- విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక హాస్టలు వసతులు కలవు.

అడ్మిషన్లు ప్రారంభమైనవి. క్లాసులు ప్రారంభం 11-8-89

వివరములకు వెంటనే సంప్రదించండి :

# విద్యాభారతి అకాడమి ఆఫ్ ఇంజనీరింగ్

బారకాసు నెల్లూరు-524 001 ఫోన్ : 5580

దిగజారుడు సినిమాల నేరస్తు లెవరు?

# ప్రేక్షకులా? నిర్మాతలా?

తెలుగు సినిమాలలో పతనానికి దిగజారిపోతున్న విలువలకు కారకులెవరు? ప్రేక్షకులా నిర్మాతలా దర్శకులా? తెలుగు సినిమాలు ఎందుకింత కొన్నపడిపోతున్నాయి. ప్రేక్షకుల మనసుకి ఐదింటింప ఎలా క్యాష్ చేసుకోవడమే వ్యాపారమాత్రంగా ఎందుకు పరిగణింపబడుతున్నది? తల్లి దండ్రులతో కలిసి, పదేళ్ళ కూతుర్ని పిల్లలు సినిమా చూడలేని దౌర్భాగ్య పరిస్థితి ఎందుకు ఏర్పడుతున్నది?

ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పు కోవడమంటే, గొంగడిలో వెంట్రుకలేరడమే అవుతుంది. అయినా పతనమైపోతున్న కళావిలువలపట్ల తనకున్న ఆవేదనను, ఈ దుస్థితిని సంస్కరించాలనే ఆర్తిని కప్పిపెట్టుకోలేక పోయిందేమో పాపం-హైదరాబాదు సెన్సార్ అధికారిణి శ్రీమతి రత్న ప్రభ తెలుగుసినిమా ముఖ్యులందరినీ భాగ్యనగరంలో కూరేసి, వారిముందు ఈ ప్రశ్నలుపెట్టి సమాధానాలు అడిగిందామె. 'తెలుగు సినిమాలలో మారుతున్న విలువలు' అనే అంశంపై ఆమె నిర్వహించిన సెమినార్‌లో ఈ ప్రశ్నలను ప్రస్తావించారు.

అయితే కొమ్ములు తిరిగిన తెలుగు దర్శక సామ్రాట్టులు, నిర్మాత చక్రవర్తులు పిలుస్నింటికి కలిపి ఇచ్చిన ఒకేఒక సమాధానం ఏమిటో తెలుసా? ప్రేక్షకులు అటువంటి చిత్రాలే చూస్తున్నారు కాబట్టి. మేమూ అవే తీస్తున్నాం. అవి! నా బంగారు పట్టిలో ప్రేమపెలికే కట్టినా అనే హైటిలో, ఏడుగురు దాసుమారులు కథలో మారిన పేరిచ్చిన సమాధానానికి అ పెమి



'కొండవీటి దాదా' లో సిల్క్‌స్మిత

నార్‌లో పాల్గొన్న మేధావులంతా నివ్వెరపోయారట!

కళలపట్ల అవగాహనలేమి, కుసంస్కారం, ఒక చిత్రం సక్సెస్ అయితే పేరుతోసహా కాపీకొట్టి అదేమూసలో తీయాలనుకునే వ్యాపారతృష్ణ, స్వంతంగా కథను ఎంపిక చేసుకోలేని భావదారిద్ర్యం, సినిమాను సినిమాగా తీయలేని అసమర్థతను కప్పిపెట్టుకోవడానికి భారీ సెట్టింగులతో, అర్ధనగ్న నృత్యాలతో, అర్థం పర్థంలేని ఫైటింగులతో, వెకిలి సంభాషణలతో ప్రేక్షకులను మభ్యపెడుతూ అదే తమ ఘనతగా విర్రవీగే ప్రబుద్ధులు ఇంతకంటే ఏమిసమాధానం చెప్పగలరు చెప్పండి?

ఎంత దుర్మార్గమైన సమాధానం ఇది! ఆ సభ్యత, అశ్లీలం, హింస వుంటేతప్ప సినిమాలు చూడమని ఏ తెలుగు ప్రేక్షకులైనా నిర్మాతకు అర్జీ పెట్టుకున్నారా? అదేనిజమైతే ఏ అసభ్యతా లేని శంకరాభరణం, ప్రతిఘటన, మౌనరాగంవంటి చిత్రాలు ఎట్లా విజయవంతమౌతున్నాయి. అంకుశం ఎందుకు అంత గొప్పగా ఆడుతున్నది? అతి లో-బడ్జెట్‌లో, అతిచిన్న నటీనటులతో, కేవలం నవ్వులే కథ, కథనంగా వస్తున్న రాజేంద్రప్రసాద్ సినిమాలను ఏ ప్రేక్షకులైనా మేము చూడముగాక చూడంఅని హోర్నముందు ప్రదర్శనలు చేస్తున్నారా?

చివరకు నవరసాలకు అసభ్యరసం జోడించి చిత్రాన్ని పండించడానికి జయమాలినినో, జ్యోతిలక్ష్మినో పాడుకునేవారు. ఇప్పుడు రోజులు పోయాయి. రాధ, విజయశాంతివంటి అగ్రహీరోయిన్లే గుడ్డలిప్పి ఎగర

-కొరవ 11వ పేజీలో

# నెల్లూరీయులు తీసిన రెండు వెరైటీచిత్రాలు

ఈవారంలో నెల్లూరీయుల సినిమాలు రెండు చూశాను. రెండూ ఒకదానికొకటి పరస్పర విరుద్ధమైన కథలు.

పసితనంలోనే సమాజ నిరాదరణకు గురై, ప్రేమరాహిత్యంలో పెరిగి, తన మీదే తనకు కసితో, తనచుట్టూవున్న సమాజంపై క్రోధంతో, తనకళ్ళఎదుట జరిగే అక్రమాలు, అన్యాయాలు, దుర్మార్గాంపై ఆవేశంతో, ఆ క్రోశంతో క్రూరంగా ప్రవర్తించే యువ పోలీసుఅధికారి కథ ఒకటి;

చిన్నతనంనుంచే శృతిమించిన తల్లిదండ్రుల ప్రేమవాత్సల్యంతో అల్లరి చిల్లరిగా తిరిగి; పెరిగిన తర్వాత తటస్థించిన జీవిత వాస్తవాలను జీర్ణించుకోలేక తనపై జాలిచూపించే సమాజంనుంచి దూరంగా పారిపోయి, తనమీద తనకే సెల్ఫ్‌పిటీతో, దిగులుతో కృశించిపోతూ, ప్రేయసిని చూసిన తర్వాత కల్గిన స్ఫూర్తితో ఆత్మస్థైర్యం జీవితంపై మమకారం పెంచుకున్న యువకుడి కథ ఇంకొకటి. మొదటిది- అంకుశం; రెండవది- గీతాంజలి.

రెండు కథలకూ పొంతన లేకపోయినా రెండుసినిమాలకూరాలాసామ్యాలున్నాయి. నిర్మాతలిద్దరూ నెల్లూరు యువకులు. అమెరికాకుపోయి ఎం. బి. ఎ. చదివి, పరిశ్రమల రంగంలో ప్రవేశించాలనుకుని, తండ్రిని అనుసరించాలనే సంకల్పంతో సినిమాలలో తలమునకలైపోయిన ఎం. శ్యామసుందరరెడ్డి; ఉన్నతవిద్య చదివినా పరిశ్రమరంగంలోనూ లేని గ్లామర్‌కు ఆకర్షితుడై సినిమాల్లో తొలిసారిగా నిర్మాతగామారిన ప్రసీద్‌కుమార్ రెడ్డి!

మూడు ఫైట్లు, ఆరు డ్యూయెట్లు కలిపితే ఒక సినిమా అవుతుందనే భ్రమ రాజ్యంచేస్తున్న రోజులలో మామూలుకు భిన్నంగా చిత్రాలుతీశారు వీరిద్దరూ!

అంకుశంలో స్పెషాలిటీ- విలన్‌కు

అంకుశం,
గీతాంజలి-
ఒక పరామర్శ

ఇమేజ్ సృష్టించి, ప్రాధాన్యతకల్పించడం. హీరోకంటే విలన్‌చుట్టే అధిభాగం కథ నడుస్తుంది. ఆ పాత్రను రూపొందించడంలో 'ప్రతిఘటన' రూపశిల్పి స్వర్గీయ టి. కృష్ణను ఆధారంగా పెట్టుకున్నట్లున్నారు దర్శకుడు కోడి రామకృష్ణ. ఆ పోలికలుకొన్ని పునరావృతమైనప్పటికీ పాత్రచిత్రీకరణంలో ఆ దృష్టి తంగాచేశారు. అసలు చిత్రమే ప్రతిఘటనను పోలివుంది; ప్రతిఘటనకంటే మెరుగ్గా తయారైందన్నా ఆశ్చర్యంలేదు. వ్యాపార

-కొరవ 10 వ పేజీలో


దివ్యస్మృతి

# గడి నరసారెడ్డి

పదవ వర్ధంతి



దశమ వర్ధంతి 4-8-89 తేది

నీ జ్ఞాపకాలను తలచుకొని నీవులేని ఈ లోకంనుండి
నీ ఆత్మశాంతికై చిరకాలము జన్మరాహిత్యముగా నీవు
దైవసన్నిధిన వుండవలెనని అనుక్షణమూ ప్రార్థిస్తూ-

గడి వెంకటసుబ్బారెడ్డి,
సీతారామమ్మ.
తల్లిదండ్రులు

మరియు

బంధు మిత్రులు - అన్నారెడ్డిపాళెం



మా ఇంటిజ్యోతి, నిరంతరం మా హృదయాంతరాళాలలో
వెలిగే జ్యోతి, మా అభివృద్ధికి కారకులు
అనురాగంతో మమ్ములను తన గుండెలలో దాచుకున్న
ప్రేమమయుడు,

మా తండ్రి

# మాగుంట రాఘవరెడ్డిగారి

## పన్నెండవ వర్ధంతి

1-8-89 తేది మంగళవారం నెల్లూరు రంగనాయకులపేట
శ్రీ రాఘవ కళ్యాణమండపము నందు జరుపబడును.
వారి పవిత్రాత్మకు మా శ్రద్ధాంజలులు.

---

మాగుంట సుబ్బరామరెడ్డి అండ్ బ్రదర్స్
సిద్ధపరపు మధుసూదనరెడ్డి - అల్లుడు

---



ఉన్నతమూ ఉదాత్తమూ అయిన వ్యక్తిత్వంతో
అకుంఠిత ప్రజా సేవాతత్పరతతో
పదిహేను సంవత్సరాలు పార్లమెంటు సభ్యుడుగా
అమలిన ప్రజాజీవితం గడిపి
అశేష ప్రజల ఆదరాభిమానాలకు పాత్రుడై

# స్వర్గీయ డి. కామాక్షయ్యగారు

భౌతికంగా మనకు దూరమై 3-8-89 తేదీకి
ఏడు సంవత్సరములు నిండుతూంది.
ఈ ఏడవ వర్ధంతి సందర్భంగా
వారి దివ్యస్మృతికి ఇదే మా

## శ్రద్ధాంజలి

—కుటుంబ సభ్యులు.

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, - Nellore 524 001